- జరుగుతున్న వాటికి కర్తృత్వాన్ని

  నీ నెత్తిన వేసుకున్నప్పుడు వాడే పదం - **ప్రారబ్ధం.**

  దేవుని మీద వేసినప్పుడు వాడే పదం - **భగవదిచ్ఛ.**

  ఏది అర్థం కాక ఉన్నప్పుడు వాడే పదం - **విధి.**

  ఈ మూడింటి **అర్థం** 'నాకు తెలియదు' అనే.

- కళ్ళు తెరిస్తే - **సాకార** ధ్యానం.

  కళ్ళు మూస్తే - **నిరాకార** ధ్యానం.

  నిరాకార ధ్యానమే **మహా తపస్సు**. దీనివల్ల

  "అనుభవించేవాడు - అనుభవింపపడేవాడు – అనుభవం".

  ఈ **త్రిపుటాలన్నీ** పోతాయి.

- మాయ --

  తెలిసిన వాడికి ఎప్పుడూ **ఉండదు.**

  తెలిసి తెలియని వాడికి **ఎప్పుడూ ఉంటుంది.**

  లేని దాన్ని **ఉన్నట్లునుకోవడమే** 'మాయ'.

  ఈ మాయ వల్లే **గురువులతో** పని పడుతుంది ఎవరికైనా.